# BOARD OF SECONDARY EDUCATION (AP)
## SUMMATIVE ASSESSMENT – II
## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER
## PAPER - II (TELUGU VERSION)

సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40

సూచన: ప్రశ్నపత్రం (A & B) చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

సమయం: 2 గంటలు | పార్టు – A | గరిష్ఠ మార్కులు: 30

### సెక్షన్ – I

సూచనలు: i) కింది నాలుగు ప్రశ్నలకు 1 – 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

ii) అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు.

iii) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. $4 \times 1 = 4$

1. 'క్విట్ ఇండియా' ఉద్యమం ఎప్పుడు జరిగింది? దాని అర్థం ఏమిటి?
2. 1978లో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కౌలుదార్ల హక్కులను కాపాడటానికి ఏ పథకాన్ని చేపట్టింది?
3. 'రాచరికభరణం' అని దేన్ని అంటారు?
4. నానాజాతిసమితి చేసిన కృషిని ప్రశంసిస్తూ రెండు వాక్యాలు రాయండి.

### సెక్షన్ – II

సూచనలు: i) కింది అయిదు ప్రశ్నలకు 4 – 5 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

ii) స్వల్ప సమాధాన ప్రశ్నలు.

iii) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. $5 \times 2 = 10$

5. ప్రాంతీయ ఆకాంక్షలు, ప్రాంతీయ పార్టీల ఏర్పాటుకు ఎలా దారి తీశాయి?
6. నాజీల చేతుల్లో అల్పసంఖ్యాక వర్గాలవారు ఏవిధంగా శిక్షకు గురయ్యారు?

కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| కాలపట్టిక | |
|---|---|
| రాజ్యాంగ సభ ఎన్నికలు | 1946 |
| రాజ్యాంగ సభ ముందు రాజ్యాంగ ముసాయిదాను ఉంచడం | 1948 |
| రాజ్యాంగాన్ని ఆమోదించడం | నవంబరు 26, 1949 |
| రాజ్యాంగాన్ని అమలు చేయడం | జనవరి 26, 1950 |

7. a) రాజ్యాంగ సభ ఎన్నికలు ఎందుకు జరిగాయి?

   b) భారత ప్రజలు గణతంత్ర దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?

   c) రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షులు, ముసాయిదా కమిటీ అధ్యక్షులు ఎవరు?

కింది గ్రాఫ్‌ను గమనించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి.




8. a) రాజ్యాంగ సవరణ అంటే ఏమిటి?

b) ఏ సంవత్సరాల్లో రాజ్యాంగ సవరణలు ఎక్కువగా జరిగాయి?

9. 1980లో భారతదేశంలోని కొన్ని ప్రాంతీయ పార్టీల పేర్లు, ఆయా రాష్ట్రాల్లో ఇచ్చారు. ఆ రాష్ట్రాల పేర్లు రాయండి.



## సెక్షన్ – III

సూచనలు: **i) కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు 8 – 10 వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

**ii) దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.**

**iii) ఈ ప్రశ్నలకు అంతర్గత వెసులుబాటు (Internal Choice) ఉంటుంది.**

**iv) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.** **4 × 4 = 16**

**10.** రెండు ప్రపంచ యుద్ధాలు జరగడానికి కారణాలను వివరిస్తూ, వాటి ఫలితాలను కూడా రాయండి.

**(లేదా)**

ప్ర: 1967 ఎన్నికల తర్వాత రాజకీయ వ్యవస్థలో వచ్చిన ముఖ్యమైన మార్పు లేవి?

**11.** కింది పేరాను చదివి బ్రిటిష్‌వారి **విభజించి పాలించు** అనే విధానంపై వ్యాఖ్యానించండి.

నిరాశతో తమ పాలన పై తిరగబడుతున్న భారతీయులతో ఎలా వ్యవహరించాలో బ్రిటన్‌కు తెలియలేదు. ప్రజలపై కాంగ్రెస్‌కు ఉన్న పట్టు బలహీనపడేలా చేసి దాన్ని దండించడానికి ఉండే మార్గాల కోసం చూశారు. దేశప్రజలకు ప్రాతినిధ్యం వహించడానికి కాంగ్రెస్‌కు ఏం అధికారం ఉందంటూ అనుమానాలను లేవనెత్తసాగారు. అదే అదనుగా **విభజించి పాలించు** అనే సిద్ధాంతాన్ని వారు పూర్తిస్థాయిలో అమలు చేశారు.

ఈ దిశగా బ్రిటిష్ ప్రభుత్వం ముస్లింలీగ్ ప్రణాళికలకు మద్దతు ఇచ్చి ప్రోత్సహించి కాంగ్రెస్‌కు ఇచ్చే ప్రాముఖ్యాన్ని తగ్గించసాగింది. ఈ కాలంలోనే ముస్లింలీగ్‌లో ఎం.ఎ జిన్నా లాంటి నాయకులు ప్రజారాజకీయాల్లో క్రియాశీలపాత్ర పోషించసాగారు.

**(లేదా)**

ప్ర: కింది పేరాను చదివి సామాజిక మార్పు కోసం రాజ్యాంగం ఏం చేసిందో వ్యాఖ్యానించండి.

సామాజిక మార్పునకు దోహదం చేసే అనేక అంశాలు రాజ్యాంగంలో ఉన్నాయి. అంటరానితనాన్ని నిషేధించడం గురించి మీరు చదివారు. దీనికి ఒక మంచి ఉదాహరణ రాజ్యాంగంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లను కల్పించడం, ఈ ఈ వర్గాలు తరతరాలుగా ఎదుర్కొన్న అన్యాయాలకు అధిగమించడానికి, వారి ఓటు హక్కుకు సరైన అర్థాన్ని ఇవ్వడానికి, సమానత్వానికి, కేవలం హక్కు ఇస్తే సరిపోదని రాజ్యాంగ నిర్మాతలు విశ్వసించారు. వారి ప్రయోజనాలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక రాజ్యాంగ చర్యలు అవసరం. అందుకే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రయోజనాలను కాపాడటానికి శాసనసభా స్థానాలు రిజర్వేషను లాంటి అనేక ప్రత్యేక అంశాలను రాజ్యాంగ నిర్మాతలు కల్పించారు. ఈ వర్గాలకు ప్రభుత్వరంగ ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు కూడా రాజ్యాంగం అవకాశం కల్పించింది.

**12.** గత వేసవిలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరగడానికి ప్రధాన కారణం, సూర్యుడి హానికర కిరణాలను అడ్డుకునే ఓజోన్ పొర కాలుష్యం వల్ల దెబ్బతినడమేనని శాస్త్రజ్ఞులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఓజోన్ పొర పరిరక్షణకు మీరు అందించే సూచనలేవి?

**(లేదా)**

ప్ర: ప్రాంతీయ పార్టీలు జాతీయ సమైక్యతకు భంగం కలిగిస్తాయని మీరు భావిస్తున్నారా? మీ సమాధానాన్ని సమర్థిస్తూ ఎందుకో వివరించండి.

www.eenadupratibha.net

**13.** కిందివాటిని మీకిచ్చిన ప్రపంచ పటంలో గుర్తించండి.

a) 1) ఫాసిజం పార్టీ జన్మించిన దేశం

2) కెనడాకు పశ్చిమాన ఉన్న దేశం

3) బ్రిటిష్ వలస రాజ్యంగా ఉండి 1947, ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందిన దేశం

4) లెనిన్, స్టాలిన్‌లు పరిపాలించిన దేశం

జ:




a) 1) ఫాసిజం పార్టీ జన్మించిన దేశం – ఇటలీ

2) కెనడాకు పశ్చిమాన ఉన్న దేశం – అలస్కా

3) బ్రిటిష్ వలస రాజ్యంగా ఉండి 1947, ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందిన దేశం – భారతదేశం

4) లెనిన్, స్టాలిన్‌లు పరిపాలించిన దేశం – రష్యా

www.eenadupratibha.net

(లేదా)

ప్ర: కిందివాటిని మీకిచ్చిన ప్రపంచ పటంలో గుర్తించండి.

b) 1) పోర్చుగల్

2) వెనిజులా

3) బర్మా

4) బ్రెజిల్

జ:




www.eenadupratibha.net

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మొత్తం మార్కులు: 10

## సెక్షన్ – IV

**సూచన:** సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో **A, B, C, D** లలో ఒకదాన్ని రాయండి.

$20 \times \frac{1}{2} = 10$

**14.** పాఠాలు చెప్పేటప్పుడు ఏ దేశ ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాల్లో ఉన్నదాన్ని మార్చి ఫ్రెంచి ప్రభుత్వాన్ని విమర్శించేవారు? (  )

A) వియత్నాం B) నైజీరియా C) చైనా D) భారతదేశం

**15.** కింది సంఘటన సరైన కాలక్రమమేది? (  )

1) పెకింగ్ యూనివర్సిటీ చైనాలో ఏర్పాటు

2) జపాన్ చైనాపై దాడి

3) చైనా కమ్యూనిస్టు పార్టీ స్థాపన

4) లాంగ్ మార్చ్ (చైనా)

A) 1, 2, 3, 4 B) 2, 3, 4, 1 C) 1, 3, 4, 2 D) 4, 3, 2, 1

★ కింది పట్టికను చదివి 16, 17 బిట్లకు జవాబులు ఇవ్వండి.

**కాలపట్టిక**

| | |
|---|---|
| రష్యా విప్లవం | 1917 |
| మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు | 1918 |
| వర్సెయిల్స్ ఒప్పందం | 1919 |
| నానాజాతి సమితి ఏర్పాటు | 1919 |
| జర్మనీలో హిట్లర్ ప్రాభవం | 1933 |
| రెండో ప్రపంచ యుద్ధం ఆరంభం | 1939 |

**16.** నానాజాతి సమితి స్థాపకుడు- (  )

A) రూజ్‌వెల్ట్ B) ఉడ్రో విల్సన్

C) హిట్లర్ D) ముస్సోలినీ

**17.** వర్సైయిల్స్ ఒప్పంద సమావేశానికి ఏ దేశాలను ఆహ్వానించలేదు? (  )

A) రష్యా, జర్మనీ, ఆస్ట్రియా B) అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్

C) రష్యా, అమెరికా, జర్మనీ D) ఇటలీ, జపాన్, ఫ్రాన్స్

**18.** 'పాకిస్థాన్'/ 'పాక్‌స్థాన్' అనే పేరును ఎవరు రూపొందించారు? (  )

A) ఎం.ఎ. జిన్నా B) ఎం.ఎస్. ఖాన్

C) చౌదరీ రెహ్మత్ అలీ D) మహ్మద్ ఇక్బాల్

www.eenadupratibha.net

**19.** హైదరాబాద్, ట్రావెన్‌కోర్‌లలో పాలక జమీందార్లకు వ్యతిరేకంగా రైతాంగం చేపట్టిన పోరాటం- ( )

A) విప్లవ పోరాటం B) సాయుధ పోరాటం C) మౌన పోరాటం D) ఏదీకాదు

★ కింది పట్టికను పరిశీలించి **20, 21** బిట్లకు సమాధానాలు ఇవ్వండి.

**కాలపట్టిక**




**20.** జర్మనీ చేపట్టిన మారణహోమంలో బలైనవారు ( )

A) యూదులు, జిప్సీలు B) పోలిష్ పౌరులు

C) మానసిక, శారీరక వైకల్యం ఉన్న జర్మన్‌లు D) అందరూ

**21.** రెండో ప్రపంచ యుద్ధం తక్షణ కారణం- ( )

A) హిట్లర్ పోలెండ్‌పై దండెత్తడం

B) అమెరికా జపాన్‌పై అణుబాంబు వేయడం

C) జపాన్ అమెరికాపై యుద్ధం ప్రకటించడం

D) అన్నీ

**22.** 'తెభాగ ఉద్యమం' కిందివారిలో ఎవరికి సంబంధించింది? ( )

A) పెద్దరైతు ఉద్యమం B) కౌలుదార్ల ఉద్యమం

C) సైనికుల ఉద్యమం D) అటవీప్రాంత ప్రజలు ఉద్యమం

**23.** స్వదేశీ సంస్థానాల నుంచి రాజ్యాంగ సభకు ఎంతమంది ఎన్నికయ్యారు? ( )

A) 83 B) 85 C) 93 D) 95

**24.** జపాన్ పార్లమెంటు పేరు- ( )

A) డైట్ B) రీచ్‌స్టాగ్ C) డ్యూమా D) కాంగ్రెస్

**25.** కిందివాటిలో విభిన్నంగా ఉన్నదాన్ని గుర్తించండి. ( )

A) స్వాతంత్ర్య పోరాట అనుభవాల నుంచి భారత రాజ్యాంగం ఏర్పడింది.

B) అప్పటికే ఉన్న రాజ్యాంగం నుంచి భారత రాజ్యాంగం రూపొందింది.

C) ముసాయిదా రాజ్యాంగాన్ని ఉన్నది ఉన్నట్లుగా ఆమోదించారు.

D) భారత రాజ్యాంగం దేశాన్ని పాలించడానికి రాజ్యాంగ సూత్రాలు, అంశాలను పేర్కొంది.

**26.** మొదటి సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు జరిగాయి? ( )

A) 1951 B) 1952 C) 1953 D) 1954

**27.** పంచశీల ఒప్పందం ఏ దేశాలకు సంబంధించింది? ( )

A) ఇండియా – పాకిస్థాన్ B) ఇండియా – రష్యా

C) ఇండియా – శ్రీలంక D) ఇండియా – చైనా

**28.** చండీగఢ్ ఏ రెండు రాష్ట్రాలకు రాజధాని? ( )

A) పంజాబ్, హర్యానా B) పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్

C) హర్యానా, హిమాచల్‌ప్రదేశ్ D) జమ్మూకాశ్మీర్, పంజాబ్

**29.** మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రం ( )

A) తమిళనాడు B) ఆంధ్రప్రదేశ్ C) కర్ణాటక D) కేరళ

**30.** 1977 ఎన్నికల్లో జనతాపార్టీలో విలీనమైన పార్టీలు ( )

A) స్వతంత్ర పార్టీ

B) కాంగ్రెస్ (O)

C) భారతీయ జనసంఘ్, భారతీయ లోక్‌దళ్, సోషలిస్టు పార్టీ

D) పైవన్నీ

**31.** 'పేదల కోసం ఖర్చు చేస్తున్న రూపాయిలో 15 పైసలు కూడా వారికి చేరడం లేదు' అని ఎవరన్నారు? ( )

A) జవహర్ లాల్ నెహ్రూ B) ఇందిరాగాంధీ

C) రాజీవ్‌గాంధీ D) పి.వి. నరసింహారావు

**32.** అసోంలో ఉద్యమం రావడానికి ప్రధాన కారణం-

A) ఉద్యోగాల్లో బెంగాలీలు ఎక్కువగా ఉండటం

B) బంగ్లాదేశ్ నుంచి వలసలు ఎక్కువగా ఉండటం

C) టీ, చమురు రంగాలు స్థానికేతరుల చేతిలో ఉండటం

D) పైవన్నీ

**33.** మొదటి సంకీర్ణ పార్టీ ప్రభుత్వానికి ఎవరు నాయకత్వం వహించారు? ( )

A) మొరార్జీ దేశాయి B) వి.పి. సింగ్

C) హెచ్.డి. దేవెగౌడ D) పి.వి. నరసింహారావు

**పార్టు – B**

**జవాబులు**

14-A; 15-C; 16-B; 17-A; 18-C; 19-B; 20-D; 21-A; 22-B; 23-C; 24-A; 25-C; 26-B; 27-D; 28-A; 29-B; 30-D; 31-C; 32-D; 33-A.

**రచయిత: బొమ్మిడి నారాయణరావు**